# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం। 9 ఆగస్టు। 2025 । పేజీలు 6


## రాఖీ శుభాకాంక్షలు తెలిపిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



ఎల్లారెడ్డి ఆగష్టు- 8(ప్రజా జ్యోతి) మానవ సంబంధాల్లోని పవిత్రమైన సోదరీసోదరుల బంధాన్ని దృఢ పరిచే రాఖీల పండుగ సందర్భంగా ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అన్నాతమ్ముండ్లు తమ అక్కా చెల్లెండ్లకు ఎల్ల వేళలా అండగా ఉంటారని, ప్రేమను పంచుతారనే భరోసా రాఖీ పండుగలో ఇమిడి ఉన్నదని ఎమ్మెల్యే అన్నారు. సోదరభావంతో ప్రేమానురాగాలతో ప్రతి సంవత్సరం శ్రావణమాసం పౌర్ణమి నాడు, రాఖీలు కట్టుకుంటూ జరుపుకునే రాఖీ పండుగ, భారతీయ సంస్కృతీ సాంప్రదాయాల్లో అనాది నుంచి కొనసాగుతున్న గొప్ప ఆచారమని పేర్కొన్నారు. రక్షాబంధన్ వేడుకల సందర్భంగా దేశ ప్రజల నడుమ సహోదర భావం మరింతగా పరిడవిల్లాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆకాంక్షించారు.



2

## ఇందిరమ్మ నిర్మాణాలు వేగిరం

### కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



## వరాలిచ్చే తల్లి.. వరలక్ష్మీ దేవి

3



## ప్రతి ఇంటికి జాతీయ జెండా

### బిజెపి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు

కామారెడ్డి ప్రతినిధిబీ ఆగస్టు 8. (ప్రజాజ్యోతి) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కార్యక్రమాలలో భాగంగా నిర్వహించే, హర్గర్ తీరంగా విభజన గాయల స్మృతి దినం, హర్ ఘర్ తిరంగా, తిరంగా యాత్రలపై అంశంపై బీజేపీ కామారెడ్డి జిల్లా కార్యాలయంలో కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జాతీయ జండా ఎగరవేయాలని, ఇందుకోసం ప్రజలను జాగృత పరచాల్సిన బాధ్యత ప్రతి బీజేపీ కార్యకర్తలపై ఉందని అన్నారు. ఎంతో మంది త్యాగాల ఫలితైన భారత స్వాతంత్ర ఉద్యమం గురించి నేటి తరానికి అర్థం అయ్యేలా వివరించాలని అన్నారు. ఈ నెల 13,14 తేదీన ప్రతి మండలం, గ్రామంలో తిరంగా యాత్ర లు చేయాలని పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి జాతీయ జండా ను అందజేయాలని అన్నారు. ఆగస్ట్ 14 న భారత్, పాకిస్థాన్ దేశాలు రెండుగా విభజించబడిన నాటి గాయాలు వివరించాలని అన్నారు. మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలను శుభ్రపరిచి ప్రాంగణం అంతా శు భ్రం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అరుణతార, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, కార్యక్రమ కన్వీనర్ వెంకటేష్, నాయకులు కిషన్ రావు, మోటూరి శ్రీకాంత్, వేణు, నరేందర్, శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, రవీందర్, రాజగోపాల్, లింగారావు తదితరులు పాల్గొన్నారు.



# భారీ వరద

నాగిరెడ్డిపేట్,ఆగష్టు08(ప్రజాజ్యోతి): గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పోచారం ప్రాజెక్ట్ లోకి వరద నీరు చేరుతున్నట్లు డీఈ వెంకటేశ్వర్లు తెలిపారు.ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు లింగంపేట్,గుందారం వాగుల ద్వారా వరద నీరు ప్రాజెక్ట్ లోకి వస్తుందని దింతో ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 21 అడుగులకు గాను శుక్రవారం ఉదయం వరకు 18.4 అడుగులకు ప్రాజెక్ట్ నీటిమట్టం చేరిందని,ఎగువ కురుస్తున్న వర్షాలకు 2321 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుందని దింతో 1.820 టీఎంసీ లకు గాను1.498 టీఎంసీల నీరు ప్రాజెక్ట్ లో నిల్వ ఉందని డీఈ తెలిపారు.



# ఇందిరమ్మ నిర్మాణాలు వేగిరం

**కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

రామారెడ్డి ఆగస్టు 08 (ప్రజా జ్యోతి) ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తున్నందున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ లబ్దిదారులకు సూచించారు. రామారెడ్డి రైతు వేదికలో నూతన ఆహార కార్డులు ,కొత్త రేషన్ కార్డు మంజూరు పత్రాలు మరియు కుటుంబ సభ్యుల చేర్పు పత్రాలను లబ్ధిదారులకు మండల కేంద్రంలో 704 నూతన రేషన్ కార్డులు మరియు 1457 పాత రేషన్ కార్డుల్లో సభ్యుల చేర్పులు మంజూరయ్యాయని తెలిపారు. తదుపరి

మండలంలోని రంగంపేట్ గ్రామములో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. నిరుపేదలు సైతం సంతోషంగా సొంత ఇంటిలో సౌకర్యవంతంగా నివసించేందుకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇంటి నిర్మాణానికి అవసరమైన అన్ని రకాల మెటీరియల్స్ లభ్యమయ్యేలా జిల్లా అధికార యంత్రాంగం చూసుకుంటుందని త్వరగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకునే విధంగా ఇసుక, మొరం



మరియు ఇటుకలు ఏలాంటి కొరత లేకుంట లబ్ధిదారులకు అంధుబాటులో ఉండలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి.విజయపాల్ రెడ్డి, ఎంపీడీవో నాగేశ్వర్ , ఎంపీ ఓ. తిరుపతి రెడ్డి, తాసిల్దార్ ఉమ లత, ఆర్ఐ రవికాంత్, సుచిత్ర, ప్రశాంత్, ఆయా గ్రామాల సెక్రటరీలు, ఆహార భద్రత లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు షెట్కార్ జన్మదిన వేడుకలు

బీర్కూర్ ఆగస్టు 8 ప్రజా జ్యోతి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ జన్మదినాన్ని పురస్కరించుకొని బీర్కూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధి బాలికల పాఠశాలలో కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ మాజీ కార్యదర్శి అబ్దుల్ అహ్మద్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోగు నారాయణల ఆధ్వర్యంలో కేకు కట్ చేసి పిల్లలకు స్వీట్లు బిస్కెట్లు పంచి పెట్టారు. అనంతరం అబ్దుల్ అహ్మద్, పోగు నారాయణలు మాట్లాడుతూ.. తమ నాయకులు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ ఊరికి,నియోజకవర్గానికి చేసినటువంటి అభివృద్ధి ని గురించి వివరించారు, వారు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. పిల్లలు బాగా చదివి ఉన్నత మైన స్థానానికి ఎదగి ఉపాధ్యాయులకు, తల్లి తండ్రులకు మంచి పేరు తేవాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రే నాగరాజు, మాజీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పోతుల వెంకటేశం, మాల మహానాడు మండల అధ్యక్షులు నల్వేరు మొగులయ్య, చీలం సంతోష్, ఇస్తరాకుల సాయిలు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ వలలో పడి లక్ష రూపాయల లూటీ

గాంధారి, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని గండివేట్ తాండాకు చెందిన సభావాత్ అనిల్ అనే యువకుడు సైబర్ మోసగాళ్ల వలలో చిక్కి రూ. 1,08,816 కోల్పోయాడు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని ఆశ చూపిన సైబర్ నేరగాళ్లు, వాట్సాప్ ద్వారా పరిచయమై అనిల్‌ను మోసగించారు. గుర్తు తెలియని వ్యక్తి పంపిన లింక్‌పై నమ్మకంతో, ఆన్‌లైన్‌లో కొంత డబ్బు పెట్టుబడి పెట్టాడు. అయితే, అతని ఖాతా నుంచి మొత్తం రూ. 1,08,816ను సైబర్ నేరగాళ్లు దోచుకున్నారు. ఈ మోసాన్ని గుర్తించిన అనిల్ వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి, అనంతరం గాంధారి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై స్పందించిన గాంధారి ఎస్.ఐ. ఆంజనేయులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ వాడే వారు అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫేక్ యాప్‌లు, లింకులను ఓపెన్ చేయవద్దని ఆయన సూచించారు.

## ఉచిత వైద్య శిబిరం

గాంధారి ఆగష్టు 8(ప్రజాజ్యోతి ) గాంధారి మండలంలోని రామ్ లక్ష్మణ్ పల్లి, రాంపూర్ గడ్డ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు వైద్యాధికారి డాక్టర్ సాయికుమార్ డాక్టర్ గౌతమి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించామని పంపిణీ చేసినట్లు వారు పేర్కొన్నారు. జ్వరం వాంతులు విరేచనాలు తదితర సమస్యలతో బాధపడుతున్న వారు వైద్య సేవలు పొందాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ ఎల్లేశం, ఏఎన్ఎం జయసుధ, ఆశా వర్కర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయ సమయ వేళలు మార్చండి




సదాశివనగర్ ఆగస్టు 8 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండల కేంద్రంలోని గ్రంథాలయం సమయ వేళలు మార్చాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, కార్యదర్శికి పాఠకులు విన్నవించుకున్నారు. ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు సమయ వేళల్లో మార్పు చేయలని కోరారు. అలాగే నిరుద్యోగ పాఠకులకు కావలసిన రిఫరెన్స్ బుక్స్, కాంపిటేటివ్ ఎగ్జామ్ కి సంబంధించిన పుస్తకాలు, జనరల్ స్టడీస్, ఎస్సై, కానిస్టేబుల్, డీఎస్సీ, ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్, టెస్ట్ బుక్స్, ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు స్టడీ మెటీరియల్ బుక్స్, తోపాటు వైఫై, ఇంటర్నెట్ కనెక్షన్ అందుబాటులో ఉంచాలని కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఆర్డీఓ




ఎల్లారెడ్డి ఆగస్టు 8 (ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డి మండలంలోని జంగమాయపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను శుక్రవారం ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థనరసింహ రెడ్డి పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో బేగం పెంచాలని లబ్ధిదారులకు సూచించారు . ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఆర్డీఓ మాట్లాడుతూ ఇటుక సిమెంట్ స్టీల్,ఇసుక ధరలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వీటి ధరలు కట్టడి చేసేందుకు తగిన చర్యలు ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకోవాలని లబ్ధిదారులు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఇంటి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రకాష్, ఏపీఓ వినోద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారుల తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన డిపిఓ మురళి

గాంధారి ఆగస్టు 8 (ప్రజాజ్యోతి) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా గాంధారి మండలంలోని నేరల్ తండా, నేరల్, కాయితీ తాండ, గుడి వెనుక తాండ లలో డీపీఓ మురళి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లు ఇంకా పూర్తి చేయని లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు పూర్తిచేసి పథకం ప్రయోజనాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వర్, ఎంపీఓ లక్ష్మీనారాయణ, ఏపీఎం ప్రసన్నకుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



సదాశివనగర్ ఆగస్టు 8 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం లింగంపల్లి చౌరస్తాలో హరాలే సాహెబ్ రావ్ నూతన శ్రీ కృష్ణ సాయి ఫిల్లింగ్ స్టేషన్ను ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు

## వరి పొలాల పరిశీలన


గాంధారి, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి) గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం రోజున వ్యవసాయ అధికారి రాజలింగం ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిబంధనల మేరకు ధరలకే ఎరువులు విక్రయించాలని దుకాణదారులకు సూచించారు. అనంతరం, ఆయన ఏఈఓలతో కలిసి రాంపూర్ గడ్డలోని వరి పొలాలను సందర్శించారు. వరి పొలాల్లోని వ్యాధులను పరిశీలించి, వాటి నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని రైతులకు సలహా ఇచ్చారు.





## ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు

సిరికొండ ఆగస్టు 8 (ప్రజా జ్యోతి) ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు. సిరికొండ మండలం గోప్యా నాయక్ తండ శివారులో ఉన్న చంద్రు మహారాజ్ ఆలయ సమీపంలో శుక్రవారం గడ్డం మీది తాండ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను రెండు ట్రాక్టర్లలో తరలిస్తుండగా వారిని పట్టుకుని అదుపులోకి తీసుకొని ట్రాక్టర్లలను పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై జె రామకృష్ణ తెలిపారు.




## ఇచ్చిన హామీ ప్రకారం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వెంటనే అమలు చేయాలి

సిరికొండ ఆగస్టు 8 (ప్రజా జ్యోతి) వ్యవసాయ కార్మికులను విస్మరిస్తే తగిన బుద్దిచెప్తాం. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్) జిల్లా ఉపాధ్యక్షులు బి. కిశోర్, జిల్లా నాయకులు కే. రాంజీల డిమాండ్. ఇచ్చిన హామీ ప్రకారం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వెంటనే అమలు చేయాలని, వ్యవసాయ కార్మికులను విస్మరిస్తే తగిన బుద్దిచెప్తామని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్) జిల్లా ఉపాధ్యక్షులు బి. కిశోర్, జిల్లా నాయకులు కే. రాంజీల డిమాండ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్) సిరికొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

## వరాలిచ్చే తల్లి....వరలక్ష్మీ దేవి

ఎడపల్లి ఆగస్ట్ 08(ప్రజాజ్యోతి) శ్రావణ శుక్రవారం హిందువులకు అత్యంత పవిత్రకరమైన రోజుగా పరిగణిస్తారు.ఈరోజు లక్ష్మీ దేవిని పూజిస్తే కోరిన వరాలు ఇస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో శుక్రవారం మహిళలు పెద్ద ఎత్తున వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. వ్రతకాల సమయంలో స్నానమాచరించి నూతన వస్త్రాలు ధరించి అమ్మవారి పూజకోసం తీరొక్క పూలతో అలంకరించి రకరకాల పండ్లతో నైవేద్యం సమర్పించి మొక్కులను సమర్పించుకున్నారు.వ్రతం పూర్తయ్యాక నిండు మనసుతో ముత్తైదువులకు పసుపు,కుంకుమ, తమలపాకులు, జాకెట్ ముక్కవక్కలు, పసుపు కొమ్ము, రూపాయి నాణెం,పువ్వులు పండ్లు వంటి వాటితో వాయినం ఇస్తే లక్ష్మీదేవి సంపూర్ణ అనుగ్రహం లభిస్తుందని మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.






## మొరాయించిన ఆర్టీసీ చార్జింగ్ బస్

ఇందల్వాయి మండలం ప్రజా జ్యోతి న్యూస్ ఇందల్వాయి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు నిజాంబాద్ నుండి కామారెడ్డి వెళ్తున్న టి ఎస్ ఆర్ టి సి ఎలక్ట్రికల్ బస్సు, %స్త్ర%, 16, టి2154 ఉందల్వాయి బస్టాండ్ వద్దకు రాగానే బస్సు ఎలక్ట్రికల్ లోపు వలన నష్టాల్లోనే ఆగిపోవడం విశేషం, డ్రైవర్ నిజాంబాద్ డిపో మెకానిక్ కు ఫోన్ చేసి సమాచారం అందించగా ఆయన బస్సు ప్రారంభం కాకపోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు కండక్టర్ డ్రైవర్ మరో బస్సు ఆపి ఈ బస్సులో ఉన్న ప్రయాణికులను ఆ బస్సులో ఎక్కించి పంపించడం జరిగింది ప్రభుత్వం తలపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం ప్రజలకు మేలు కరంగా ఉంటుంది అని అనుకుంటే, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా అయిపోయిందని ప్రజలు వాపోతున్నారు, ఇకనైనా ప్రభుత్వం చర్య తీసుకుని ప్రజలకు మేలు కలిగే విధంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు,




## విద్యుత్ వినియోగదారుల సమస్యలకు పరిష్కారం!

**-టి జి ఎన్ పి డి సి ఎల్ సంజీవరావు!**

బీర్కూర్ ఆగస్టు 08 ప్రజా జ్యోతి బీర్కూర్ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ నందు సోమవారం 11.08.2025 నాడు ఉదయం 10:30 గంటల నుండి మధ్యానం 1గంట వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందన్నారు ఏ డి ఈ ఓ పి బాన్సువాడ (ఐ సి) టి జి ఎన్ పి డి సి ఎల్ సంజీవ రావు తెలిపారు. బీర్కూర్,బాన్సువాడ టౌన్, బాన్సువాడ రూరల్ మరియు నస్రుల్లాబాద్ మండలాల వినియోగదారులు తమ సమస్యలు ప్రత్యక్షంగా చెప్పి ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవలని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు.




## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం మండల అధ్యక్షులు సత్యనారాయణ

ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి. ఇందల్వాయి మండల కేంద్రంలోని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని బిజెపి మండల అధ్యక్షుడు లోలం సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. ఇందల్వాయి తాండ ,రంజిత్ నాయక్ తండా, గండితాండ, త్రియంబక్ పేట్, చంద్రయన్ పల్లి, గ్రామాలలో మహా సంపార్క్ అభియాన్ లో భాగంగా నేడు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్ఆర్ఈజీఎస్ కింద వస్తున్న నిధుల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. వీధి దీపాలు గాని, సీసీ రోడ్లు గాని, డ్రైనేజీలు గాని, పల్లె ప్రకృతి వనాలు రైతు వేదికలు స్మశాన వాటికలు, రేషన్ బియ్యం, యూరికు కేంద్ర ప్రభుత్వం దాదాపు 1370 సబ్సిడీని భరిస్తున్నట్టు సత్యనారాయణ తెలిపారు. కేంద్రం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల్లో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు అవగాహన కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు నాయిడి రాజన్న, వై. కిషన్, జగత్ సింగ్, అశోక్, యూ. శ్రీను, బి. కిషన్, మహేందర్, సురేందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## తూంపల్లిలో హైమాస్ట్ లైట్ ఏర్పాటు



సిరికొండ ఆగస్టు 8 (ప్రజ జ్యోతి) తూంపల్లి గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నూతన హైమస్ లైట్ ఎర్పటు చేయడం జరిగింది.. అడిగిన వెంటనే హైమస్ లైట్ ఏర్పాటు చెసిన నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు అర్వింద్ అన్నకు జిల్లా అధ్యక్షుడు దినేష్ అన్నకు తూంపలి గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గంగా మురళి, రాజు, రాజేందర్, గంగాధర్,రాజేశ్వర్, రవి, మల్లేష్,రమెష్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ ను గుర్తించడమే ఉపాధ్యాయుల బాధ్యత!

బీర్కూర్ ఆగస్టు 8 ప్రజాజ్యోతి బీర్కూర్ ప్రైవేట్ పాఠశాల సన్ వే స్కూల్లో వరల్డ్ అబాకస్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగ పరమేశ్వరరావు, పాఠశాల కరస్పాండెంట్ కొర్రి శేఖర్ యాదవ్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ యొక్క అబాకస్ స్కిల్స్ ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ అబాకస్ వలన పిల్లలలో మెంటల్ మాథ్స్ స్కిల్స్, క్రియేటివిటీ, రైట్ సైడ్ బ్రెయిన్ అభివృద్ధి, లిజనింగ్ స్కిల్స్ మరియు మెమొరీ పవర్ పెరుగుతాయని అన్నారు





# ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కె.వి.ఆర్

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 8. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు సదర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాజరాజేశ్వరి మాత ఆలయ వార్షికోత్సవ సందర్భంగా ఆహ్వానం మేరకు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి శుక్రవారం హాజరైనారు.పట్టణ పురవీధుల్లో కలశాల ఊరేగింపు మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# బ్యాంకు లింకేజీ రుణ లక్ష్యం 37 కోట్లు



**-ఐకేపీ ఏపీఎం రామనారాయణ గౌడ్**

నాగిరెడ్డిపేట్,ఆగష్టు08(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట మండలంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ ద్వారా మహిళా సంఘాలకు 37 కోట్ల రూపాయల రుణాలు అందించడమే లక్ష్యమని ఐకేపీ ఏపీఎం రాంనారాయణగౌడ్ తెలిపారు.శుక్రవారం ఐకేపీ కార్యాలయంలో వివోఏలతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో గల 683 సంఘాలకు 37 కోట్ల రూపాయల రుణాలు అందించాలన్నదే లక్ష్యం కాగా ఇప్పటి వరకు 75 సంఘాలకు 6 కోట్ల 92 లక్షల రూపాయల రుణాలు అందించినట్టు ఆయన తెలిపారు. స్త్రీనిధి రుణాల 87 శాతం పెండింగ్ లో ఉన్నాయని రికవరీ చేయడంలో నాగిరెడ్డిపేట మండలం మిగతా మండలాల కన్నా వెనుకబడి ఉందన్నారు స్త్రీనిధి రుణాల రుణాల రికవరీ ఈ నెల 20వ తేదీ వరకు 50 శాతానికి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు అందుకోసం క్లస్టర్ వారీగా బృందాలు ఏర్పాటు చేసి రికవరీ చేస్తామని రికవరీ ఫలితాలను బట్టి మిగత గ్రామాల్లో రికవరీ చేస్తామన్నారు.60 ఏళ్ళు పైబడిన వృద్ధులకు ప్రత్యేకంగా నూతన సంఘాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. వికలాంగులు కోసం కూడా సంఘాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా కిశోర బాలబాలికల కోసం అనగా 14 నుండి 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లల కోసం కూడా సంఘాలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు పొందిన మహిళలు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదుగుతున్నారు. రుణాలను కూడా సకాలంలో తిరిగి చెల్లిస్తుండడంతో బ్యాంకులు మహిళలకు నమ్మకంగా రుణాలనిస్తున్నాయి..గ్రామాల్లో చదవడం, రాయడం వచ్చి సుమారుగ చదువుకున్న వారికోసం 10 వ తరగతి పరీక్షలు రాయుటకు సంబంధిత పాఠశాలలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. అందుకు వెయ్యి రూపాయల ఫీజ్ చెల్లించాలని సూచించారు. అలాగే పది పాసైన వారుకూడా ఇంటర్ పరీక్షలు రాసే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యకురాలు బెస్త శాంత, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ అసిస్టెంట్ ముత్యం రెడ్డి,అకౌంటెంట్ రాజు, సీసీలు దత్తు,రమేష్,నారాయణ,సాయిలు, రషీద్, సుజాత,వివోఏ లు పాల్గొన్నారు.

# రాఖీ పండగ శుభాకాంక్షలు తెలిపిన సాయిబాబా

ఎల్లారెడ్డి ఆగస్టు- 8( ప్రజా జ్యోతి) రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎల్లారెడ్డి మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్మ సాయిబాబా శుభాకాంక్షలు తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజలంతా ఘనంగా జరుపుకునే రాఖీ పౌర్ణమిసోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.రాఖీ పౌర్ణమిని అన్నచెల్లెళ్ళ అనుబంధాలను అందరూ ఆనందోత్సాహాలతో సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు.



# సౌత్ క్యాంపస్ లో వృక్షా బంధన్.

భిక్కనూరు ఆగస్టు 8 (ప్రజా జ్యోతి) మండలంలోని తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణంలో శుక్రవారం వృక్షాబంధన్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి, సంరక్షించాలని సూచించారు. రక్షాబంధన్ కట్టి ఎలాగైతే తోబుట్టువుల బంధాన్ని కాపాడుకుంటామో, అదేవిధంగా వృక్షాబంధన్ కార్యక్రమం చేపట్టి వృక్షాలను కూడా కాపాడాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



గాంధారి ఆగష్టు 8(ప్రజాజ్యోతి) గాంధారి మండల కేంద్రంతో పాటు అన్ని లాభనా లంబాడీ తండాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు లంబాడీ సమాజ్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇది తండాల్లో ఉన్న ఒక ప్రత్యేకమైన సంప్రదాయమని చెప్పారు.ఈ సంప్రదాయం ప్రకారం, పెళ్ళి కాని యువతులు తమ తండాలోని ప్రతి ఇంటికీ వెళ్లి రాఖీ కడతారు. ఇలా రాఖీ కట్టడం అనేది చాలా కాలంగా వస్తున్న ఆచారం. రాఖీ కట్టిన తర్వాత, ప్రతి ఇంటి పెద్దలు ఆ యువతులకు స్వీట్లు లేదా కొంత డబ్బు ఇవ్వడం ఆనవాయితీ.రాఖీ పౌర్ణమి సందర్భంగా తండాలోని పెద్ద నాయకుని ఇంట్లో ప్రత్యేక నృత్య కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. ఈ వేడుకలో మహిళలు, పురుషులు కలిసి ఉత్సాహంగా 'ఖేల్ ఖుద్' నృత్యం చేసి పండుగను జరుపుకుంటారు. ఈ సంప్రదాయం తండా ప్రజల మధ్య ఐక్యతను, అనుబంధాన్ని పెంచుతుందని నాయకులు పేర్కొన్నారు.

# రిక్వెస్ట్ స్టాప్ పెట్టండి

భిక్కనూరు ఆగస్టు 8 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండల




ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద అన్ని బస్సులు ఆపాలని కళాశాల పూర్వ విద్యార్థి బద్రి కోరారు.ఇప్పుడు భిక్కనూరు చౌరస్తాలో బస్సు ఆపడం వల్ల విద్యార్థులు ఒక కిలోమీటర్ దూరం నడవాల్సి వస్తుంది.అదేవిధంగా నూతనంగా నిర్మితమైన డబ్బులు బెడ్ రూమ్ ఇల్లు కూడా అక్కడే ఉండడంతో అక్కడ ఉన్నవారు కూడా రిక్వెస్ట్ స్టాప్ పెట్టాలని కోరడం జరిగింది.కాబట్టి డిపో మేనేజర్ కరుణశ్రీ రిక్వెస్ట్ స్టాప్ పెట్టేదిశగా ఆలోచన చేయాలని స్థానికులు కోరారు.



# నూతన ఆలయ నిర్మాణానికి విరాళం

గాంధారి ఆగష్టు 8(ప్రజాజ్యోతి) గాంధారి మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీ జగదంబ మాత మరియు శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయానికి ఆర్థిక సహాయం వెల్లువెత్తుతోంది. ఈ ఆలయ నిర్మాణానికి మాజీ చైర్మన్ దేవిసింగ్ కుమారుడు దర్బార్ కిరాణా షాప్ యజమాని అయిన మాతురా లాభనా తరపున రూ. 11,001 విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ శంకర్ నాయక్ మాట్లాడుతూ, ఆలయ నిర్మాణానికి సహకరించిన వారిని అభినందించారు."శ్రీ జగదంబ దేవి, శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని మేము కోరుకుంటున్నాము" అని శంకర్ నాయక్ అన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శంకర్ నాయక్, లవణ యూత్ మండల్ అధ్యక్షుడు మరియు మాజీ ఉపసర్పంచ్ నర్సింగ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బస్సి రవీందర్, చందు, హరి, మోతి, దౌలత్ రామ్, వెంకట్ మేస్త్రి మరియు ఇతర భక్తులు కూడా పాల్గొన్నారు. నూతన ఆలయ నిర్మాణం వేగంగా సాగుతోంది, భక్తుల నుంచి మరింత సహకారం లభిస్తుందని ఆలయ కమిటీ ఆశాభావం వ్యక్తం చేశారు.



# అల్మాజీపూర్ లో దోమల నివారణపై అవగాహన

ఎల్లారెడ్డి ఆగస్టు 8 (ప్రజా జ్యోతి) ప్రజలంతా దోమల వలన వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని దోమల నిర్మూలనపై అవగాహన కలిగిఉండాలని మాత్తమల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డాక్టర్ శరత్ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి మండలంలోని అల్మాజీపూర్ గ్రామంలో ఫ్రైడే %-% డ్రై డే కార్యక్రమం నిర్వహించి దోమల నివారణ పై అవగాహన నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధులపై వారు మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలన్నారు. ఇంటి పరిసరాల్లో కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ డబ్బాలు, పాత కుండలు, పాత టైర్లు, నీరు నిల్వ ఉన్న తొట్లు, పనికిరాని వస్తువులను ఉంచుకోరాదన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి గోవిందరెడ్డి, హెల్త్ ఎక్సటేషన్ అధికారి జనార్దన్ రెడ్డి, రాణి రాజేశ్వరి ఆరోగ్య పర్యవేక్షకులు ఆరోగ్య కార్యకర్త పర్వ, ఆశ కార్యకర్తలు, అంజమని సుశీల, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 8. బాన్సువాడ పట్టణంలోని కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు నివాసంలో శుక్రవారం జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అలీబిన్ అబ్దుల్లా మాట్లాడుతూ జహీరాబాద్ ఎంపీగా ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు, పార్లమెంటు నియోజకవర్గన్ని అభివృద్ధి చేస్తున్నా ఎంపీ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ , మాజీ కౌన్సిలర్ కాసుల రోహిత్ , నాయకులు అజీమ్ , ఎజాస్ , అఫ్రోజ్ , నార్ల రవీందర్ , పిట్ల శ్రీధర్ ,నార్ల ఉదయ్ , హాకీమ్ , లక్ష్మా న్, గంగుల గంగారం, గోపాల్ రెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఉధృతంగా.. బాలమ్మ వాగు

ఎడపల్లి ఆగస్ట్ 08 (ప్రజాజ్యోతి) నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం కుర్నపల్లి గ్రామం నుండి మోస్రా వెళ్ళు ప్రధాన రహదారి మధ్యన గల బాలమ్మ వాగు సమస్య మూడు నియోజకవర్గాల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది.ప్రతి సంవత్సరం వర్షాకాలంలో బాలమ్మ వాగు తీవ్ర సమస్యగా మారుతోందని ప్రజలు తెలిపారు.కుర్నాపల్లి బోధన్ నియోజకవర్గం, ముత్తకుంట నిజామాబాద్ నియోజకవర్గం,మోస్రా బాన్స్ వాడ నియోజకవర్గాలకు మధ్యన బాలమ్మ వాగు ఉంది.కుర్నాపల్లి,ముత్తకుంట గ్రామాల ప్రజలు బాలమ్మ వాగు దాటి మోస్రా,చందూర్, బడాపహాడ్,వర్ని,బాన్స్ వాడ కు వెళ్లాల్సి ఉంటుం ది. అలాగే కుర్నపల్లి మీదుగా కొత్తపేట,మల్లారం, నాగారం,నిజామాబాద్ కు ప్రజలు వెళ్తుంటారు. తిరిగి ప్రజలు అదే రహదారి మీదుగా ముత్తకుం ట, కుర్నాపల్లి,మంగల్ పాడ్,ఎడపల్లి గ్రామాలకు వెళుతుంటారు.కుర్నాపల్లి మీదుగా ఠాణాకలాన్, అలీసాగర్,జాన్కంపేట్, నిజామాబాద్,బోధన్ ప్రాంతాలకు ప్రతినిత్యం అనేక మంది రాకపోకలు సాగిస్తారని ప్రజలు తెలిపారు.బాలమ్మ వాగు దాటి మూడు నియోజవర్గాల ప్రజలు రాకపోకలు సాగిస్తారని చెప్పారు.ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వర్షాలకు బాలమ్మ వాగు వంతెనపై పొంగి ప్రవహిస్తుంది.దింతో మూడు నియోజకవర్గాల ప్రజలకు రాకపోకలు నిలిచిపోతాయని వారు తెలిపారు.గత రెండు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్నందున కుర్నపల్లి శివారులోని బాలమ్మ వాగు పొంగిపొర్లుతోంది.దింతో ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. బాలమ్మ వాగు సమస్య అనేక సంవత్సరాల నుండి ఎదురవుతోందని,అధికారులు,ప్రజా ప్రతి నిధులకు మొరపెట్టుకున్న ఇప్పటివరకు పట్టించుకున్న నాథుడే లేరని అన్నారు.ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు మారుతున్నా బాలమ్మ వాగు సమస్య పరిష్కరించడం లేదని విమర్శించారు.ఇటీవల బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి బాలమ్మ వాగును సందర్శించి స్వయన సమస్య పరిశీలించారు.బాలమ్మ వాగు వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు కానీ ఇంతవరకు సమస్య సమస్యలాగే ఉంది అని అన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు,బోధన్ నియోజకవర్గం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లు స్పందించి బాలమ్మ వాగుపై వంతెన నిర్మించి ప్రజల సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.





## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్

నాగిరెడ్డిపేట్,ఆగష్టు08(ప్రజాజ్యోతి): రాఖీ పౌర్ణమి సంధర్భంగా నాగిరెడ్డిపేట్ మండలంలోని జప్తి జానకంపల్లి గ్రామంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శాఖ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమన్ని నిర్వహించారు. ఒకరినీకొకరు రాఖీలు కట్టారు . అనంతరం స్వయం సేవక్ భూపతి రాజు మాట్లాడుతూ రక్షాబంధన్ విశిష్టతను వివరించారు.నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మన ఇద్దరం మన దేశానికి మన ధర్మానికి రక్ష హిందువునాని జీవించు హిందువుగా గర్వించు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ కళాశాలకు ఫర్నిచర్ అందజేత

నాగిరెడ్డిపేట్,ఆగష్టు08(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఆఫీస్ రూమ్ తో పాటు తరగతి గదిలో ఫర్నిచర్ లేక అధ్యాపకులు అలాగే కళాశాల విద్యార్థులు ఇబ్బంది పడడంతో ఈ విషయాన్ని మండల నాయకులు,ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా కలెక్టర్ తో చర్చించి రూ. 8 లక్షలు మంజూరు చేయించి ఐదు లక్షలతో ఈ ఫర్నిచర్ ను కళాశాలకు అందించారు. అదేవిధంగా త్వరలోనే రూ 3లక్షలతో కంప్యూటర్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు విద్యార్థులు ఎమ్మెల్యే మదన్ మోహన్రావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




## వాహనాల తనిఖీ

దిల్ పేట్ మండల ప్రజా జ్యోతి ఆగస్టు 8 బీబీపేట మండల కేంద్రంలో బిబీపేట ఎస్ఐ ప్రభాకర్ వాహనాల తనిఖీ చేశారు. ఈ ఎస్ఐ ప్రభాకర్ మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ పెట్టుకొని వాహనం నడపాలని సూచించారు. ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని తెలియజేశారు. వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపకూడదని చెప్పారు. మరియు రోడ్డు భద్రత నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని సూచించారు.